JOHN DEERE FINANCIAL

# న్యాయమైన ఆచరణ పద్ధతుల సూత్రావళి

జాన్ డీర్ ఫైనాన్షియల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ('మేము', 'మనము', 'మన') ఈక్రింది న్యాయమైన పద్ధతుల సూత్రావళిని ఆచరణకు స్వీకరిస్తున్నాము.

ఈ న్యాయమైన ఆచరణ పద్ధతుల సూత్రావళి, ఈ క్రింది వ్యవహారాలకు వర్తిస్తాయి.

- ఋణ దరఖాస్తులు, మరియు వాటి పరిశీలన
- ఋణాల అంచనాలు, మదింపులు, మరియు వాటి నియమ నిబంధనలు.
- ఋణాల పంపిణీలు, మరియు వాటి నియమ నిబంధనలలో మార్పులు.
- ఋణ పంపిణీ తరువాత జరిగే ఋణ పర్యవేక్షణ.

సాధారణ నిబంధనలు

I. ఋణ దరఖాస్తులు మరియు వాటి పరిశీలన

- ఋణ గ్రహీతకు పంపే అన్ని సమాచారాలు, సందేశాలూ, స్థానిక భాషలో గానీ లేక ఋణగ్రహీతకు అర్ధమయ్యే భాషలోగానీ ఉంటాయి.
- ఋణ దరఖాస్తు ఫారాలు ఋణగ్రహీత యొక్క సంక్షేమముపై ప్రభావాన్ని చూపే అవసరమైన సమాచారాన్ని కలిగి ఉంటాయి; దీనివలన ఋణ గ్రహీత మన కంపెనీ యొక్క నియమ నిబంధనలను ఇతర బ్యాంకింగేతర ఆర్ధిక కంపెనీలు (ఎన్. బీ. ఎఫ్. సీ. లు) విధించే నియమ నిబంధనలతో పోల్చి చూచుకొని, తన తెలివిడి, వివేకం, విచక్షణతో సరియైన నిర్ణయాన్ని తీసుకో కలుగుతాడు. ఋణ దరఖాస్తు ఫారము, దరఖాస్తుతో పాటుగా సమర్పించవలసిన పత్రాల వివరాలను కూడ సూచించ వచ్చును.
- పూర్తిచేసిన, అన్ని పత్రములను కలిగి ఉన్న దరఖాస్తులు అందినపుడు, వాటిని ముట్టినట్లుగా ఋణగ్రహీతకు తెలపటమే కాకుండా, దరఖాస్తుపై సుమారు ఎంత సమయంలోపల నిర్ణయం తీసుకోబడుతుందో మేము తెలియ చేయటం జరుగుతుంది.

II. ఋణాల అంచనాలు, మదింపులు, మరియు నియమ నిబంధనలు

- ఋణము మంజూరు చేసినపుడు, ఋణ మంజూరు పత్రము ద్వారా కానీ, లేక మరొక విధముగా గానీ , మంజూరు చేసిన ఋణము మొత్తము , మంజూరు నియమ నిబంధనలు, సంవత్సరీకరించబడిన వడ్డీ రేటు, దానిని వర్తింపచేసే పద్ధతి, మొ. వాటన్నిటినీ ఋణగ్రహీతలకు స్థానిక భాషలో కానీ, లేక వారికి అర్ధమయ్యే భాషలో కానీ లిఖిత పూర్వకంగా తెలియ చేసి ఆ షరతులకు ఋణగ్రహీతల అంగీకారాన్ని మా రికార్డులలో ఉంచుతాము. బాకీని ఆలస్యంగా చెల్లించినపుడు వర్తింపచేసే అపరాధ వడ్డీ విషయాన్ని ఋణ ఒప్పందంలో పెద్ద-నల్లటి అక్షరాలతో సూచించుతాము.
- ఋణ ఒప్పందం మరియు దానికి అనుబంధంగా ఉండే అన్ని పత్రాల నకళ్ళను, వీలైనంత వరకు స్థానిక భాషలో కానీ, లేక ఋణ గ్రహీతకు అర్ధమయ్యే భాషలో కానీ , ఋణ మంజూరు సమయంలో ఋణ గ్రహీతలందరికి అందచేస్తాము.

III. ఋణాల పంపిణీ, మరియు వాటి నియమ నిబంధనలతో సహా.

- ఋణ పంపిణీ కార్యక్రమ పట్టిక, వడ్డీ రేట్లు, సేవల ఛార్జీలు, ముందుగా చెల్లిస్తే విధించే ఛార్జీలు, మరియు ఇతర ఛార్జీలు, /విధింపులు, మొదలగు అన్ని విషయాలు, వాటిలో మార్పులు, చేర్పులు, అన్నిటినీ ఋణగ్రహీతలకు స్థానిక భాషలో కానీ వారికి అర్ధమయ్యే భాషలో కానీ, మరియు ఎవరి ఖాతాలకు వర్తించే విషయాలను వారికి విడివిడిగానూ, మరియు అందరికీ వర్తించే విషయాలను

బహిరంగ ప్రకటనల / మా వెబ్ సైట్ ద్వారా, సమయానుగుణముగా తెలియ చేస్తాము.

- వడ్డీరేట్లు, ఛార్జీలు, విధింపులలో జరిగే మార్పులను రాబోయే రోజులకు (భవిష్యత్తుకు) వర్తించే విధంగా చేస్తాము.
- రుణ ఒప్పందం క్రింద జరగవలసిన చెల్లింపులను లేదా రుణ గ్రహీత చేయవలసిన పనులను (పెర్ఫార్మెన్స్) ముందుకు జరపటం, మొత్తం అప్పుసే తిరిగి చెల్లింప వలసినదిగా రుణగ్రహీతను కోరటం (దీనిని రీకాల్ అంటారు), వీటిని రుణ ఒప్పందంలో చెప్పబడిన షరతుల ప్రకారమే చేస్తాము.
- రుణ గ్రహీత చెల్లించ వలసిన అన్ని బకాయిలను కట్టిన తరువాత, అప్పు మొత్తము అంతా ముట్టిన తరువాత, బాకీదారు మాతో ఉంచిన హామీలను, తనఖా ఆస్తులను, వస్తువులను, అన్నిటినీ విడుదల చేసే విషయం, మాకు రుణగ్రహీతనుండి రావలసిన ఇతర క్లెయిములకు లోబడి ఉంటుంది. మరియు మాకు రుణ గ్రహీత నుండి రావలసి ఇతర క్లెయిముల వివరాలను, ఇంకనూ ఏ నిబంధనల ననుసరించి మేము ఆ హామీలను, తనఖా ఆస్తులను మా క్లెయిము చెల్లింపులు / పరిష్కారాలు జరిగే దాకా, మా వద్ద ఉంచుకునే హక్కును కలిగి ఉన్నామో, బాకీ దారుకు నోటీసు ద్వారా తెలియ చేస్తాము.

రిజిష్టర్డు కార్యాలయము:
టవర్ 14, సైబర్ సిటీ, మగర్ పట్ట సిటీ, హడప్ సర్, పూనే 411013. భారత్.
టెలిఫోన్: 91(20) 66425000. ఫ్యాక్సు: 91(20) 66425001.
వెబ్ సైట్ : www.deere.co.in.

IV. సాధారణ షరతులు

- బాకీదారు తన రుణం విషయంలో చెప్ప వలసిన సంగతులను చెప్పకుండా దాచినపుడు-- అవి తరువాత బయట పడిన సందర్భాలలో తప్ప, మేము రుణ ఒప్పందంలో ఏర్పాటు చేసుకున్న షరతుల విషయంలో తప్ప, మేము రుణగ్రహీతల వ్యవహారాలలో జోక్యం చేసుకోము. అయితే, ఈ వాగ్దానము యొక్క అర్థము, మేము చట్ట ప్రకారము మా అప్పును వసూలు చేసుకునే హక్కును, మాకు ఇవ్వబడిన హామీలను, తనఖా ఆస్తులను అమలు చేసే (ఎన్-ఫోర్సు చేసే) హక్కును , అవసరమైన చోట్ల నామినీ డైరక్టర్లను నియమించే హక్కును, వీటన్నిటినీ వదులుకున్నట్లు గానీ, తగ్గించు కున్నట్లు కానీ కాదు.

- రుణగ్రహీతనుండి తన రుణ ఖాతాను బదిలీ చేయమని కోరినపుడు, ఆ కోరికకు మా అంగీకారము, లేక అన్యథా - అంటే మా అభ్యంతరాలను , ఏవైనా ఉంటే, వాటిని బాకీదారుకు అలాటి దరఖాస్తు ముట్టిన రోజునుండి 21 రోజుల లోపల తెలియ చేయ గలను. అలాటి బదిలీ, పారదర్శకంగానూ, ఒప్పందం ప్రకారంగానూ, చట్ట ప్రకారంగానూ, ఉంటుంది.

- మా రుణ వసూలు విధానం, మర్యాద, న్యాయంగా వ్యవహరించటం, మరియు నచ్చ చెప్పటం అనే విషయాలపై నిర్మించబడుతుంది.
- మేము మా రుణాల వసూళ్ల విషయంలో మేము వేళా పాళా లేకుండా అప్పుకట్టమని వెంట పడటం వంటి వేధింపులకు పాల్పడటం, కండ బలాన్ని ఉపయోగించటం, చేయబోము.

- మేము మా ఉద్యోగలను మా ఖాతాదారులతో మర్యాదతో వ్యవహరించేలాగా, శిక్షణ ఇస్తాము.
- వివిధ స్థాయిలలోని మా ఉద్యోగులు, నిర్వాహకులు తీసుకునే నిర్ణయాలపై ఖాతాదారులు ఏవైనా ఫిర్యాదులు చేస్తే వాటి పరిష్కారం-- ఆనిర్ణయాలను తీసుకున్న ఉద్యోగులు , నిర్వాహకుల కన్నా కనీసం ఒక స్థాయి అధికముగా ఉండే అధికారుల చేత ఫిర్యాదులను విని, పరిష్కరింపచేసే ఫిర్యాదుల పరిష్కార సంస్థాగత యంత్రాంగం-విధానం ప్రకారం జరుగుతుంది.
- మేము ఈ న్యాయమైన ఆచరణ పద్ధతుల సూత్రావళి ఎంత వరకు అమలు జరుగుతున్నదీ , మరియు దీని క్రింద ఏర్పాటు చేయబడిన పిర్యాదుల పరిష్కార సంస్థాగత యంత్రాంగం యొక్క పని తీరును, మా నిర్వహణా వ్యవస్థ యొక్క వివిధ స్థాయిలలో , నియమిత కాల వ్యవధులలో, సమిక్షించు కుంటాము.

- V. ఇంకా సమాచారం కొరకు సంప్రదించండి

ఈ న్యాయ ఆచరణ పద్ధతుల సూత్రావళి గురించి ఏమైనా ప్రశ్నలు, అభ్యంతరాలు, ఆలోచనలు ఉంటే, ఈక్రింది చిరునామాకి పంపండి.

అమలు అధికారి,
జాన్ డీర్ ఫైనాన్షియల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,
టవర్ 15, లెవెల్ 2,
సైబర్ సిటీ, మగర్ పట్ట సిటీ,
హడప్ సర్,
పూనే -411013.